క్లుప్తంగా

టీడీపీ దీక్షలు విడ్డూరం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నరసన్నపేట: ప్రభుత్వ ధనం కొల్లగొట్టిన కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జైలుకు వెళ్తే టీడీపీ నాయకులు మండలాల్లో దీక్షలు చేయడం విడ్డూరంగా ఉందని నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కేసీహెచ్‌బీ గుప్త అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. స్కిల్‌డెవలప్‌మెంట్ పేరిట నిరుద్యోగులను చంద్రబాబు మోసం చేసి ప్రభుత్వం ధనం రూ.371 కోట్లు మళ్లించారన్నారు. టీడీపీ హయాంలో అమలు చేసిన ఫైబర్ నెట్ వ్యవహారంలోనూ చంద్రబాబు పాత్ర స్పష్టంగా కనిపిస్తుందన్నారు. టీడీపీ నాయకులు అవినీతిపరుడికి ఈ విధంగా మద్దతుపలికి ప్రజాస్వామ్యాన్ని కించపరచడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వ ధనం కాజేసిన వారు ఎంతటి వారైనా తగిన విధంగా శిక్ష పడిన నాడే చట్టంపై అందరికీ గౌరవం ఏర్పడుతుందన్నారు. పార్టీ నాయకులు సురంగి నర్సింగరావు, రాజాపు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి పద్ధతుల్లో సాగు చేయాలి

సరుబుజ్జిలి: ప్రకృతి పద్ధతుల్లో వ్యవసాయాన్ని సాగు చేయాలని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జి పైడి మన్మథరావు తెలిపారు. రావివలస క్లస్టర్ పరిధిలోని పాలవలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై బుధవారం మహిళా సంఘాల సభ్యులు, రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రావివలస, పాలవలస సర్పంచ్‌లు వండాన కృష్ణ, గజ్జన మోహనరావు, ఐసీఆర్‌పీలు తిరుపతిరావు, సుమ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

బూర్జ: విద్యుత్ సరఫరాకు శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు అంతరాయం ఉంటుందని ఎలక్ట్రికల్ ఏఈ ఆపరేషన్ శ్రీకాకుళం ఎస్.బయ్యన్నాయుడు బుధవారం తెలియజేశారు. మండలంలోని మదనాపురం సబ్‌స్టేషన్ కంట్రోల్‌లో ఉన్న అల్లిన ఫీడర్, మదనాపురం టౌన్ ఫీడర్‌లో ఉన్న పెద్దపేట, పాలవలస, రామన్నపేట, మర్రిపాడు, జీవీపురం, కిలంతర, వైపర్త, లక్కుపురం, బొమ్మిక, మదనాపురం, జగన్నాథపురం, నీలాదేవిపురం, బూర్జ గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

బూర్జ: ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని మన్యం జిల్లా పాలకొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు, కేంద్ర సిబ్బంది అన్నారు. మండలంలోని బూర్జ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారించే పద్ధతులు, అగ్నిమాపక పరికరాలు ప్రదర్శించి వివరించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు బాధితులకు సురక్షిత ప్రదేశానికి తరలించే పద్ధతులు నేర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లు ప్రారంభం



లక్ష్ముడిపేటలో ఆధార్ అప్‌డేట్ చేస్తున్న సిబ్బంది

ఆమదాలవలస: మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లు బుధవారం ప్రారంభించారు. తొలిరోజు ఆమదాలవలస గేటు, లక్ష్ముడిపేట సచివాలయాల పరిధిలో ఆధార్ క్యాంప్‌లు నిర్వహించారు. పలువురు కేంద్రాలకు చేరుకుని ఆధార్‌లోని తప్పులు సరిచేసుకున్నారు.

విశ్వకర్మకు ప్రత్యేక పూజలు



విశ్వకర్మ పూజల్లో పాల్గొన్న సువ్వారి గాంధీ

ఆమదాలవలస: పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో నిర్వహిస్తున్న విశ్వకర్మ త్రిరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు

చిరుధాన్యాలతో ఆరోగ్యం

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం: చిరుధాన్యాలతో తయారుచేసిన పిండి పదార్థాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: రక్తహీనత నివారణకు గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో పాతపట్నం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తహీనతకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఆకు కూరలు, పాలు, గుడ్లు వంటివి తీసుకోవడం వల్ల రక్తహీనత నుంచి రక్షించుకోవచ్చన్నారు. ఐరన్, పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన చిరుధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలు, పిండి వంటలను ఎమ్మెల్యే తిలకిరించారు. అనంతరం చిరుధాన్యాలతో తయారుచేసిన కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ టి.విమలారాణి, మండల ప్రత్యేకాధికారి కరుణాకరరావు, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఎంఈఓ శ్రీధర్, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు అర్జునుడు, తాతయ్య, సచివాలయ మండల కన్వీనర్ సూర్యం, వైస్ ఎంపీపీ ఎస్.ప్రదీప్, ఆలయ చైర్మన్ ఎన్.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి..

సారవకోట: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సారవకోట ఐసీడీఎస్ సీడీపీఓ హెచ్.కె.కామాక్షి సూచించారు. బుధవారం మండలంలోని ధర్మలక్ష్మీపురం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మహా కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారం వినియోగంపై గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహార పదార్థాల ప్రదర్శనను చేపట్టారు. సూపర్‌వైజర్ సుమలత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోషణ కిట్లు సక్రమంగా వినియోగించుకోవాలి

సరుబుజ్జిలి: ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పోషణ కిట్లు లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకోవాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జి.వి.శివానందమూర్తి తెలిపారు. పోషణ్ మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సింధువాడ సచివాలయం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోవిందు కామేశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జానకి, మహిళా సంరక్షణ కార్యదర్శి జమ్మాన అలేఖ్య, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ సౌజన్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.



సారవకోట: పౌష్టికాహార వినియోగంపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ కామాక్షి

అదనపు పరిహారం త్వరలో చెల్లిస్తాం



వర్షంలోనూ గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- మెట్టూరు బిట్–3లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం
- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: మండలంలోని మెట్టూరు బిట్–3 (ఇరపాడు గ్రామం)లో బుధవారం జోరు వర్షంలోనూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లోనూ సీఎం జగన్‌కే మద్దతుగా ఉంటామన్నారు. గ్రామంలోని ఇంటింటికీ ఎమ్మెల్యే వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను అందజేశారు. పునరావాస కాలనీలో సర్పంచ్ సక్రమంగా అభివృద్ధి పనులు చేయడం లేదని పలువురు నిర్వాసితులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. కాలనీలో పలు రోడ్లు పాడయ్యాయన్నారు. రోడ్లు, కాలువలు నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ గడపగడపకు మన ప్రభుత్వానికి చెందిన రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. జగనన్న ఇళ్లు మంజూరయ్యాయని, ఇంతవరకు అధికారులు నిర్మాణాలకు అనుమతలు ఇవ్వలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. హౌసింగ్ ఏఈ గణేష్‌ను పిలిచి పనులు మరో పది రోజుల్లో ప్రారంభించాలని ఆదేశించారు. వంశధార నిర్వాసితులకు అదనపు పరిహారాలు ఇంతవరకు సుమారు రూ.156 కోట్లు జమ చేశామన్నారు. మరో రూ.56 కోట్లు విజయ దశమి నాటికి చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.పావని, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి మతం పూర్ణ, సర్పంచ్‌లు కుంచాల రత్నాలు, యర్లంకి ధర్మారావు, పార్టీ నాయకులు ఎస్.తమ్మినాయుడు, పిన్నింటి శేషగిరి, నాగేంద్ర, గండివలస ఆనందరావు, లోతుగెడ్డ తిరుపతిరావు, వై.హరిదాసు, పంకజదాస్, ఎన్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం



పాతపట్నం: బోరుభద్రలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

పాతపట్నం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని బైదలాపురం పీహెచ్‌సీ వైద్యుడు ఐ.శ్రీధర్ అన్నారు. మండలంలోని బోరుభద్ర గ్రామంలో ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ కుటుంబంలో ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. సర్వేలో బీపీ, సుగర్, హిమోగ్లోబిన్, కంటి తదితర ఆరోగ్య పరీక్షలు చేయడంతోపాటు గుర్తించిన వ్యాధుల తీవ్రత మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. సర్పంచ్ సవిరిగాన శ్రీదేవి, శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపేటలో..

బూర్జ: మండలంలోని పెద్దపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బూర్జ పీహెచ్‌సీ హెల్త్ సూపర్ వైజర్ లఖినాన సరోజిని ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. గ్రామంలోని 50 ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించి 55 మందికి వివిధ రకాల పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం ఆదిలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ శ్రావ్య, ఆరోగ్య కార్యకర్త జగదీష్, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన

హిరమండలం: ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష అమలకు శ్రీకారం చుట్టిందని ఎంఎల్‌ఓ సి.హెచ్.సి.రాజా అన్నారు. మండలంలోని ఎంఎల్‌పురం, హిరమండలం సచివాలయం–2 గ్రామ సచివాలయాలలో గ్రామ వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతీ కుటుంబాన్ని సురక్షితంగా ఉంచేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఉచిత ఆరోగ్య వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించి రోగులను గుర్తించాలన్నారు. ఈ నెల 30వ తేదీ నుంచి గ్రామాల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వితరణ..



హెచ్‌ఎంకు కంప్యూటర్, హోమ్ థియేటర్, ప్రొజెక్టర్ అందజేస్తున్న సుధాకర్ కుటుంబ సభ్యులు

పొందూరు: మండలంలోని పిల్లలవలస గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కెనడాలో ఉన్న పూర్వవిద్యార్థి గురుగుబెల్లి సుధాకర్ కంప్యూటర్, హోమ్ థియేటర్, ప్రొజెక్టర్‌ను వితరణ చేశారు. ఈ పరికరాలను సుధాకర్ కుటుంబీకులు బుధవారం హెచ్‌ఎం సుగ్గు కాసులబాబుకు అందజేశారు. గురుగుబెల్లి నరసయ్య, శ్రీరామమూర్తి, వావిలపల్లి చలపతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు

పొందూరు: మండలంలోని గోకర్నపల్లికి చెందిన మొక్కజొన్న రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వ్యవసాయశాఖ అధికారులు, జిల్లా వ్యవసాయ పరిశోధనస్థానం శాస్త్రవేత్తలు బుధవారం పరిశీలించారు. మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు, పొడ తెగులు ఆశించిందని శాస్త్రవేత్తలు తెలిపారు. వీటి ఉద్ధృతి ఎక్కువగా ఉందన్నారు. వ్యవసాయశాఖ అధికారులు కె.కృష్ణారావు, ఎస్.వెంకటరావు, సూర్యకుమారి, ఆమదాలవలస పరిశోధన కేంద్రం, రాగోలు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వై.సంధ్యారాణి, బి.స్వాతి, వై.రాజశేఖర్, పి.అమరజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

ఎల్.ఎన్.పేట: జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణ పనులు అక్టోబర్ నాటికి పూర్తిచేయాలని హౌసింగ్ ఏఈ రమేష్ అన్నారు. మండలంలోని మిరియాపల్లి, తురకపేట, దబ్బపాడు గ్రామాలలో జరుగుతున్న కాలనీ ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు. అక్టోబర్ నాటికి పనులు పూర్తిచేసి గృహ ప్రవేశాలకు సిద్ధం కావాలన్నారు. ఇప్పటికే నిర్మాణం పూర్తిచేసుకున్న స్థాయిలకు బిల్లులు చెల్లించటం జరిగిందన్నారు. శ్లాబ్, ప్లాస్టింగ్‌లు పూర్తిచేసుకుని గృహ ప్రవేశాలకు సిద్ధం కావాలన్నారు.

ఘనంగా విశ్వకర్మ నిమజ్జనం



పట్టుపురంలో విశ్వకర్మ నిమజ్జనం నిర్వహిస్తున్న గ్రామస్తులు

మెళియాపుట్టి: మండలంలోని పట్టుపురం గ్రామంలో విశ్వకర్మ విగ్రహ నిమజ్జనం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన కాశీవిశ్వేశ్వర సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులుగా హోమాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వర్షాలు పడి పంటలు బాగా పండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరినట్లు తెలిపారు. గ్రామంలోని అన్ని వీధుల్లో విశ్వకర్మ విగ్రహాన్ని ఊరేగించి నిమజ్జనం చేశారు. పలువురు సంఘ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతీ ఏటా ఇదేవిధంగా పూజలు నిర్వహిస్తామని, అయితే ఈ ఏడాది ఓ ప్రత్యేకత సంతరించుకుందని తెలిపారు. ప్రతీ ఏటా సెప్టెంబర్ 17వ తేదీన విశ్వకర్మ దినోత్సవంగా ప్రకటించడమే కాకుండా.. సెలవు దినంగా ప్రకటించడంతో ఆనందంగా ఉన్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామన్నారు. కాశీవిశ్వేశ్వర సంఘం అధ్యక్షుడు పి.కృష్ణారావు, తామాడ కామేశ్వరరావు, జి.కృష్ణారావు, తామాడ భాస్కరరావు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సురక్షిత తాగునీరు

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎమ్మెల్యే రెడ్డి శాంతికి పనుల వివరాల నివేదికను అందజేస్తున్న డీఈఈ మధుబాబు

కొత్తూరు: ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని పారాపురం గ్రామం వద్ద జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.10.53 కోట్లతో చేపడుతున్న పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ నిధులు రూ. 10.53 కోట్లతో మండలంలోని 58 గ్రామాల్లో 5,618 ఇళ్లకు కుళాయిలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 62.63 కిలో మీటర్ల పొడవున పైపులైన్లు వేస్తున్నామన్నారు. ఈ పథకం ద్వారా 36 బోర్లు తవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలకు సకాలంలో తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని డీఈఈ మధుబాబుకు ఎమ్మెల్యే ఆదేశించారు. పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలన్నారు. ప్రజల సంక్షేమము కోసం ప్రతి నిత్యం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. హిరమండలంలోని వంశధార రిజర్వాయర్ నుంచి నియోజవర్గంలోని ఐదు మండలాలకు తాగునీటి సరఫరా కోసం సీఎం జగన్ రూ.263 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. పారాపురం సర్పంచ్ కుంచాల రత్నాలు, ఎంపీటీసీ సభ్యుడు వనుము లక్ష్మీనారాయణ, జేఈ మణికంఠ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ సుజనీకుమారి

సారవకోట: ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని బుడితి సీహెచ్‌సీ సూపరెంటెండెంట్ సుజనీకుమారి సూచించారు. బుధవారం బుడితి సీహెచ్‌సీలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. గొంతు, చెవి, ముక్కు తదితర సమస్యలపై పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బుడితి సీహెచ్‌సీలో ప్రస్తుతం 9 మంది వైద్యులు సేవలందిస్తున్నారన్నారు. వైద్యులు చైతన్య, వినోద్, వైఎస్సార్‌సీపీ నాయకులు నక్క తులసీదాస్, నిక్కు రాజశేఖర్, మెండ రామకృష్ణ, జాడ కార్తీక్, గేదెల క్రాంతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పొందూరులో..

పొందూరు: స్థానిక ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ఆస్పత్రి సూపరింటెండెంట్ రామదాసు నిర్వహించారు. ఆయుష్మాన్ భవలో భాగంగా ఆరోగ్య మేళా సేవలను రోగులకు అందజేశారు. గర్భిణి, చెవి, ముక్కు, గొంతు, చిన్న పిల్లలు, మానసిక ఆరోగ్య నిపుణులు, శస్త్ర చికిత్స నిపుణులతోనూ ప్రత్యేక సేవలను అందజేయడం జరిగింది. ఈ నెల 25, 29వ తేదీలలోనూ ఈ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. వైద్యులు అనిల్‌కుమార్, సుజాత, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పొందూరులో..

పొందూరు: స్థానిక ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ఆస్పత్రి సూపరింటెండెంట్ రామదాసు నిర్వహించారు. ఆయుష్మాన్ భవలో భాగంగా ఆరోగ్య మేళా సేవలను రోగులకు అందజేశారు. గర్భిణి, చెవి, ముక్కు, గొంతు, చిన్న పిల్లలు, మానసిక ఆరోగ్య నిపుణులు, శస్త్ర చికిత్స నిపుణులతోనూ ప్రత్యేక సేవలను అందజేయడం జరిగింది. ఈ నెల 25, 29వ తేదీలలోనూ ఈ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. వైద్యులు అనిల్‌కుమార్, సుజాత, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో సత్ఫలితాలు



చిన్నారులకు ఫిజియోథెరపీ చేస్తున్న దృశ్యం

హిరమండలం: ప్రత్యేకావసరాల గల చిన్నారులకు ఫిజియోథెరపీ వరమని ఐఆర్‌టీ వైద్యాధికారి మేడం గ్రేస్ అన్నారు. బుధవారం స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేకావసరాల గల చిన్నారులకు ఫిజియోథెరపీ చేశారు. మండలం నలుమూలల నుంచి పిల్లలు హాజరయ్యారు. వారికి సిబ్బంది వైద్య సేవలందించారు. మేడం గ్రేస్ మాట్లాడుతూ ప్రత్యేకావసరాలగల చిన్నారులకు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయిస్తే సత్ఫలితాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గోవిందరావు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో బోరు ఏర్పాటు



బోరు నిర్మాణం కోసం పూజ చేస్తున్న వైస్ ఎంపీపీ ప్రదీప్

పాతపట్నం: మండల కేంద్రంలోని బాలాజీనగర్ వెనుక ఉన్న జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి సహకారంతో బుధవారం నూతనంగా బోరు నిర్మాణం చేపట్టామని వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్ అన్నారు. మండల పరిషత్ నిధులు రూ.1.50 లక్షలతో బోరు వేయడం జరిగిందని, ఇళ్ల నిర్మాణానికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నదే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈఈ వి.నర్సింగరావు, మండల ఇంజినీర్ టి.ప్రసాదరావు, సచివాలయ ఇంజినీర్ కృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు తూలుగు ప్రవీన్, రాము, ధనుంజయ, సుధ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతుల్లో గుబులు

కొత్తూరు:



సిరుసువాడలో పూత, పిందె దశలో ఉన్న పత్తి పంట

తుఫాన్ కారణంగా మంగళవారం రాత్రి నుంచి బుధవారం రోజంతా ఎడతెరిపి లేకుండా వర్షం కురుసింది. పూత, పిందె దశలో ఉన్న పత్తి పంట నష్టపోయే ప్రమాదం ఉన్నందున రైతుల్లో తుఫాన్ భయం వెంటాడుతుంది. రోజుల తరబడి వర్షం కురిస్తే పూత రాలిపోవడంతోపాటు పిందెలు (దూడ), పత్తి కాయలు కుళ్లిపోయే ప్రయాదం ఉంది. పత్తి విత్తనాలు వేసి నుంచి వర్షాలు కురుస్తునే ఉన్నాయి. వరి, మొక్కజొన్న, చెరుకు పంటలతోపాటు పలు రకాల పంటలకు వర్షం అనుకూలంగా ఉంటుందని వ్యవసాయశాఖ సిబ్బంది తెలిపారు. మండల వ్యాప్తంగా రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు లొతట్టు గ్రామాల్లోని రోడ్లపైనుంచి వర్షం నీరు ప్రవహిస్తోంది. పలుచోట్ల పంట పొలాల్లో వరదనీరు చేరింది. ఒడిశాలోనూ వర్షాలు కువరడంతో మండలంలోని పలు గ్రామాల్లోకి వరదనీరు వచ్చి చేరుతుంది. దీంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



విద్యార్థుల హాజరుపట్టిని పరిశీలిస్తున్న ఎంఈఓ రాంబాబు

హిరమండలం: తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఎంఈఓ రాంబాబు సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలతోపాటు కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. పిల్లల హాజరు పట్టికలను పరిశీలించారు. ఎఫ్ఏ–3 పరీక్షలకు విద్యార్థులను అన్నివిధాలా సంసిద్ధులు చేయాలని ఆదేశించారు. సిలబస్ రివిజన్‌తోపాటు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. హెచ్ఎం, కేజీబీవీ ప్రత్యేకాధికారి ఉన్నారు.